



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | గురువారం | నవంబర్ 23,2023 | www.navatelangana.com




### ఈవీఎం ల పనితీరుపై
# అవగాహన తప్పనిసరి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్**



**నవ తెలంగాణ- కందనూలు**

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ యంత్రాల విషయంలో ప్రతి విషయంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లో అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్ సహాయ, ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై రెండోవ విడత ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు.కలెక్టర్ హాజరై ఈవీఎంల నిర్వహణ తదితర అంశాలను వివరించారు.ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పోలింగ్ సజావుగా నిర్వహించేలా ఈవీఎం, వీవీ ఫ్యాట్ ల నిర్వహణపై అవగాహన కలిగించడంతో పాటు అనుసరించాల్సిన విధానాలు, పోలింగ్ అనంతరం చెక్ లిస్ట్ ప్రకారం అందజేయాల్సిన వివిధ పత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. సిబ్బందికి 32 ట్రైనింగ్ ఈవీఎంలతో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి నర్సింగరావు డిఇఓ గోవిందరాజులు, నోడల్ అధికారులు కృష్ణ చంద్రశేఖర రావు, ఈవీఎంల ట్రైనర్ రాఘవేందర్ శ్రీకాంత్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఐదేండ్లు ఆగం

- రేవంత్ రెడ్డి సీఎం కాలేడు....ఉత్త గ్యాస్
- చిప్పకూడు తిన్న దొంగకు బుద్ధి రాలే
- కోస్గిలోని ప్రజా ఆశీర్వాద సభలో

**ముఖ్యమంత్రి కేసీఆర్**







**నవతెలంగాణ- కోస్గి**

కాంగ్రెస్ కు ఓటేస్తే ఐదు సంవత్సరాలు ఆగమైతాం. 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఉన్న తెలంగాణని పోగొట్టి ఆంధ్రాలో కలిపి తెలంగాణ ప్రజలను గోసపెట్టింది. ఆకలి చావులు, రైతులు ఆత్మహత్యలు, బతుకుదెరువు లేక వలసలు పోయి ఆగమాగం చేసిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మండిపడ్డారు. బుధవారం కోస్గిలోని ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 15 సంవత్సరాలు పోరాటం చేసి కష్టపడి తెలంగాణను సాధించుకున్నాం. పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకొని పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను చేపట్టామన్నారు. వెనకబడిన కొడంగల్ నియోజకవర్గానికి ఏడాదిలోనే కృష్ణా జలాలను తీసుకువచ్చి 1,25,000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు.50 లక్షల రూపాయలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనడానికి వెళ్లి దొరికిన దొంగకు చిప్పకూడు తిన్న సిగ్గు రాలేదని,ఉస్మానియా విద్యార్థులు అడ్డా కూలీల అని మండిపడ్డారు. కాంగ్రెస్లో 15 మంది సీఎంలు ఉన్నారు. కాంగ్రెస్ గెలిస్తే కదా...20 సీట్లు కూడా గెలువవు. రేవంత్ సీఎం కాడు..... ఉత్త గ్యాస్... సీఎం కు పిండం పెడతాడంట..... వీరేనా కొడంగల్ గౌరవం కాపాడేది... రైతుబంధు కేసీఆర్ బిచ్చం అంటాడు. కబ్జాదారుడు... నోరు తెరిస్తే గబ్బు.. ఇదేనా మాట్లాడే తరికా అని మండిపడ్డారు.24 గంటల కరెంటు అవసరం లేదని మూడు గంటలే సరిపోతుందని.. రైతులు అందరూ 10 హెచ్ పి మోటర్లు పెట్టుకోవాలని అంటున్నాడు. 10 హెచ్పి మోటర్లు కావాలంటే సూమారు 60 వేల కోట్లు కావాలి... సీసాలు ఇచ్చే రేవంత్ రెడ్డి ఇస్తాడా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేసి బంగాళాఖాతంలో వేస్తాడంట... ధరణి పేరు మార్చి భూమాత గా పెడతాడంట. ధరణి తీసేస్తే రైతుబంధు వస్తదా... పైరవీకారులు, దళారులు, భూముల కబ్జాలతో మళ్లీ మొదటికే మోసం అవుతుందని అన్నారు.119 ఎమ్మెల్యే సీట్లు అమ్ముకొని కోట్లు దండుకున్నాడు. అందుకే గాంధీభవన్ పై రాళ్లు పడుతున్నాయి. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తుపాకీ రాయుని లాగా పని చేశాడని అన్నారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అని అంటున్నాడని అన్నారు. ఆగం ఆగం అయి కాంగ్రెస్ కు ఓటేస్తే ఐదు సంవత్సరాలు ఆగమైతాం. ఎమ్మెల్యే అభ్యర్థి మంచి చెడ్డలు,నడవడిక, పార్టీ చరిత్రలను గుర్తించి ఓటు వేయాలన్నారు. 9 సంవత్సరాలలో కొడంగల్ కు రేవంత్ ఏకాన పనిచేయలే ఉత్త నోరు పారేసుకున్నాడు. కేటీఆర్ దత్తతతో కోస్గి బస్సు డిపో, కొడంగల్,కోస్గి మున్సిపాలిటీల ఏర్పాటు, మూడు ప్రభుత్వ ఆసుపత్రుల ప్రారంభం, రోడ్డు వెడల్పు పనులు చేపట్టి అభివృద్ధి చేశామన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని గెలిపిస్తే అతని స్థాయి పెంచుతాం. ఒకరోజు మీ మధ్యనే కొడంగల్ లోనే ఉంటా మీకు కావాల్సినవన్నీ మంజూరు చేయిస్తానని కెసిఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేశవరావు, సమాచార, భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బాబా పసురుద్దీన్, కిషన్ రావు పాల్గొన్నారు.

# ఎన్నికల లెక్కింపు కేంద్రాల తనిఖీ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**నవ తెలంగాణ- నారాయణపేట టౌన్**

దత్త బృందావన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ సింగారం కళాశాలలో రిసెప్షన్ సెంటర్ మరియు ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలకు చెందిన ఫలితాలను లెక్కిస్తారని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాలలో బందోబస్తు ఉండాలని సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. లెక్కింపు రోజున సెక్టోరియల్ వైజ్ గా టేబులు ఏర్పాటు చేసి లెక్కింపు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. భార్కేడింగ్, ఎల్ఈడి స్క్రీన్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అందరికీ ఐడి కార్డులు ఆర్ఓ లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రామచందర్, అధికారులు తాసిల్దార్ రాణా ప్రతాప్ ఏఓ నర్సింగ్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే...?
- అలంపూర్ ప్రజా గర్జన సభ

# బ్రిటిష్ వాళ్లకే కాంగ్రెస్ భయపడలే..

**నవతెలంగాణ - అయిజ**

అయిజ పట్టణ కేంద్రంలో అలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ఏ. డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం అలంపూర్ ప్రజా గర్జన సభ నిర్వహించారు.ఈ సభ కు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఈ సారి జరిగే ఎన్నికలు అహంకారానికి, ఆత్మ గౌరవానికి జరుగు తున్నాయని తెలిపారు. ఇక్కడ వచ్చే ఫలితం దేశం మొత్తాన్ని ప్రభావితం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఫామ్ హౌస్‌లో కూర్చొని ఆయన పాలన చేస్తున్నారని మండి పడ్డారు. పేదల భూములను కేసీఆర్ లాక్కుంటున్నారు, తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోడీ పగబట్టారన్నారు. ఈడీ దాడులు చేసి దేశంతో పాటు తెలంగాణ ప్రజలను భయపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కానీ మోడీకి, బీజేపీకి కాంగ్రెస్ పార్టీ భయపడదని తేల్చి చెప్పారు. బ్రిటిష్ వాళ్లకే కాంగ్రెస్ భయపడలే.. అలాంటిది మోడీకి భయపడుతుందా అని ప్రశ్నించారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ మంగళవారం రాహుల్, సోనియా గాంధీల ఆస్తులను జప్తు చేసిన



విషయం తెలిసిందే అని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో తనను గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తానని, అవినీతి రహిత పాలన అందిస్తానని, ఇసుక మాఫియా కు అడ్డు వేస్తానని, మట్టి మాఫియాను పూర్తిగా నిర్మూలిస్తానని తెలిపారు. నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్దే కానీ ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మాణిక్ రావు టాక్రే,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, విజయ శాంతి, మంద జగన్నాథం, చిన్న రెడ్డి, మల్లురవి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్స్ వలి,కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

మహబూబ్‌నగర్

గురువారం | నవంబర్ 23,2023 | www.navatelangana.com


## లక్ష్మన్న హయాంలోనే గ్రామాభివృద్ధి



**రాజపూర్ :** బీఆర్ఎస్ పార్టీలో చేరిన 20మంది నందిగామ క్రాంతి నగర్ ముదిరెడ్డి పల్లి జడ్చర్ల నియోజకవర్గంతో పాటు పోలేపల్లి గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంతో కృషిచేసారని పార్టీలో చేరిన సభ్యులు తెలిపారు. నందిగామకాంతి నగర్ ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన (20) మంది గ్రామస్తులు అభిమన్య రెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు .

# మీ మౌనం చాలా ప్రమాదకరం : యెన్నం

**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**

నల్లకోటు ధరించి బాధితుల పక్షాన నిత్యం గళమెత్తే న్యాయవాదులు ఈ సమయంలో మౌనం చాలా ప్రమాదకరమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నాటి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడే సమయంలో సరియైన సమ యంలో, సరియైన నిర్ణయం తీసుకొని నాటి తెలంగాణ ఉద్యమానికి పూర్తి సహకారం అందించి తెలంగాణ రాష్ట్ర సాకారం లో ప్రధాన భూమిక పోషించారని, సమాజం క్షేమంగా ఉండాలని కోరుకునే ప్రధాన వర్గాలలో ఒక వర్గం న్యాయవాదులు అని జగమెరిగిన సత్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే వ్యక్తులు న్యాయవాదులని, న్యాయం వ్యవస్థ మీద ఇప్పటికి ప్రతి వర్గానికి నమ్మకం ఉంది అంటే అది మీలో ఉండే నిజాయితీ అని అన్నారు. ఎన్నికలు ఒక అంశం మాత్రమే, ఎన్నికలు వస్తాయి పోతాయి, కానీ, పాలమూరు ఇప్పుడు కష్టకాలం లో ఉంది, మన బిడ్డల శ్రమదోపిడీ జరుగుతుంది ఈ సమయంలో మనం మౌనం వహించడం అంటే చాలా ప్రమాదకరం అని అన్నారు. సమాజాన్ని సరియైన మార్గం లో నడిపించే న్యాయం స్థానం ఆవరణలో మనం ఒక దుర్మార్గమైన వ్యక్తి మన మంత్రి గురించి మాట్లాడుతున్నాం, నేడు అన్ని వ్యవస్థలు తన కనుసన్నల్లో నడుస్తున్నాయంటే మన ప్రజాస్వామ్యం ఏ దిశగా అడుగులు వేస్తోందో మనం ఆలోచన చేయాల్సిన సమయం ఇదే అని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం ఇవి మూడు ఈ సమాజంలో నిలబడినప్పుడు ప్రజా జీవితం సంతోషంగా, ఆనందంగా ఉంటుంది అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ నాథ్ గౌడ్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్ , మారెపల్లి సురేందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు టి.రాజేంధర్ రెడ్డ, శ్రీ జి.శ్రీనివాస్ గౌడ్, అనంత రెడ్డి , శ్రీ కుర్మయ్య, మరియు బార్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలకిష్టయ్య గౌడ్‌కు ఘన నివాళి



**మహబూబ్ నగర్ :** పీ. బాలకృష్ణయ్య గౌడ్ 16వ వర్ధంతి సభను బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టులో ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా అతివాద, మితవాద శక్తులకు వ్యతిరేకంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కమ్యూనిస్టు బాలకృష్ణయ్యగా సేవలు అందించారని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, కిల్లె గోపాల్‌లు మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీని జిల్లాలో విస్తరణలోను ఆందోళన పోరాటా నిర్వహించడం లోనూ ముఖ్యంగా కార్మిక ఉద్యమాలు నిర్మించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. అనేక ఓడుదుడుకులను ఎదుర్కొని ఉక్కుమనిషిగా నిలబడ్డారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని వారు కొనియాడారు. ఆయన పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించడానికి సీపీఐ(ఎం) పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,చంద్రకాంత్, రాజ్ కుమార్, రాందాస్, వేణుగోపాల్, వరదగాలన్న , బాను ప్రసాద్, ప్రశాంత్ లక్ష్మణ్, మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



**రాజపూర్ :** బీఆర్ఎస్ పార్టీలో చేరిన 20మంది నందిగామ క్రాంతి నగర్ ముదిరెడ్డి పల్లి జడ్చర్ల నియోజకవర్గం తో పాటు పోలేపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు ఎంతో కృషిచేసారని పార్టీలో చేరిన నూతన సభ్యులు తెలియజేశారు నందిగామ కాంతి నగర్ ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన (20) మంది గ్రామస్థులు అభిమన్య రెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు

## బర్రెలక్కపై దాడీని ఖండించండి

**మహబూబ్ నగర్ :** కొల్లాపూర్ నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీషపై దాడిని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య ఒక ప్రకటనలో ఖండించారు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల్లో పోటీ చేయడం ప్రచారం చేయడం ఒక భాగమని తెలిపారు. ప్రత్యక్ష దాడులు చేసి వ్యక్తి యొక్క పౌర హక్కును హరించడం మన రాజ్యాంగం ఇవ్వలేదన్నారు. ఎన్నికల అధికారులు పోలీసులు దాడికి పాల్పడ్డ దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీదే అధికారం

**– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్**

**వెల్దండ :** జరగబోయే ఎన్నికలలో మెజార్టీ అసెంబ్లీ స్థానాలు సాధించి కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా అధికారం చేపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ అన్నారు. బుధవారం ఉమ్మడి వెల్దండ లోని ఎర్ర వెల్లి , గోకారం , ఎర్రవెల్లి తండాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె అందజేసే పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పర్వత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పరిరక్షణకు పార్టీలు హామీ ఇవ్వాలి

- డీబీఎఫ్ ,టీవీవీయూల డిమాండ్



**నవ తెలంగాణ -మహబూబ్ నగర్**

జాతీయ గ్రామీణ ఉపాధి హమి పథకం పరిరక్షణకు పార్టీలు హమి లు ఇవ్వాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పీ శంకర్, నేషనల్ అలయన్స్ ఆఫ్ అగ్రికల్చర్ అలైడ్ వర్కర్స్ యూనియన జాతీయ నాయకులు ముట్టగళ్ళ వెంకటయ్య .డి వెంకటేశ్వరమ్మ తెలంగాణ వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ రాష్ట్ర మహిళ కార్యదర్శిలు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు డీబీఎఫ్ రూపొందించిన దళిత్ మ్యానిపేస్టోను విడుదల చేశారు .ఈ సందర్భంగా శంకర్ ,వెంకటయ్య లు మాట్లాడుతూ తరతరాలుగా అంటరానితనం , కుల వివక్ష ,అణచివేత, దోపిడీ, పీడన లకు గురవుతూ నాణ్యమైన విద్య, ఉద్యోగం, భూమి, ఉపాధి, సంపదకు, రాజకీయ ప్రాతినిధ్యానికి దూరంగా నెట్టివేయబడ్డ దళితుల సంక్షేమం ,అభివృద్ధి రక్షణలకు సమగ్ర అబివృద్ధికి కట్టుబడి ఉంటూ దళిత సాధికారతను సాధించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలలో హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ, సమానత్వాన్ని, సౌదర భావాన్ని అందించిన భారత రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉండాలని, రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధమైన విధానాలను అమలు చేయబోమని, రాజ్యాంగాన్ని మార్చబోమని హామీ ఇవ్వాలన్నారు. రాజ్యాంగ పిఠికను పాఠశాలలో ప్రార్ధన సమయంలో ప్రతిజ్ఞ చేయించాలని, మహనీయులైన బుద్దుడు, పూలె, సావిత్రి బాయి, అంబేద్కర్ తదితరుల అలోచనలను ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ వైతాళికులు భాగ్యరెడ్డి వర్మ,బత్తుల శ్యామ్ సుందర్,వెంకట్రావు లతో పాటు ప్రజాయుద్ద నౌక గద్దర్ జీవితాలను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ట్యాంక్ బండ్ పై విగ్రహలను పెట్టాలని, గద్దర్ పేరును మెదక్ జిల్లాకు పెట్టాలని కోరారు. రాజకీయ ప్రాతినిధ్యం పెంచి అసెంబ్లీ నియోజకవర్గాలలో దళితుల ప్రత్యేక ప్రతినిధిని , జనరల్ ప్రతినిధిని ఎన్నుకునె పాత పద్దతిని అమలు చేయాలని, దళితులకు రెండు ఓట్టేసే పద్దతిని సైతం తిరిగి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, టీవీవీయూ నాయకురాలు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పార్టీ జెండాలు ?

- ఎన్నికల నియమావళి ఉల్లంఘన
- నాడు ఎన్నికల కమిషన్ శేషన్ నిషేధించిన జెండాలు
- నేడు రోడ్డుకు అడ్డంగా పెద్దరేవెల్లిలో అధికార పార్టీ జెండాలు
- పట్టించుకోని అధికారులు



**బాలానగర్ :** ఎన్నికలకు విరుద్ధంగా బుధవారం బాలా నగర్ మండల ం లోని పెద్దరేవెల్లి గ్రామంలో రోడ్డుపైన ఇటు అటు అధికార పార్టీ జెండాలను కట్టినం దుకు అధికారులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆది రమణారెడ్డి అన్నారు.ఎన్నికలు రావడంతో ఆయా పార్టీ జెండా తోరణాలు రోడ్డుకు అడ్డంగా ప్రతి ఇంటి పైన ఎగురవేయడంతో నాడు ఎన్నికల కమిషనర్ సేషన్ రద్దు చేశారు.నేడు పెద్దరేవెల్లి గ్రామంలో జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తుండగా ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు హైస్కూల్ వద్ద .చౌరస్తా వద్ద తోరణాలు ఏర్పాటు చేయడం తో ఆది రమణారెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదేమిటి అన్యాయం అధికార పార్టీకి ఒక న్యాయం కాంగ్రెస్ పార్టీకి ఒక న్యాయం అని అన్నారు. వెంటనే టిఆర్ఎస్ నాయ కుల పైన చర్యలు తీసుకోవాలని అధికారు లను కోరారు

**తహసీల్దార్ వివరణ.**

తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం రావడంతో కార్యదర్శి తో జెం డాలను తొలగించినట్లుతహసీల్దార్ తెలిపారు.

# అధికారంలోకి వస్తే.. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు

**– ఎమ్మెల్యే అభ్యర్థి దస్నోజి అరవింద్ చారి**

**కందనూలు :** అధికారంలోకి రాగానే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి దస్నోజి అరవింద్ చారి అన్నారు. నాగర్ కర్నూల్ అసెంబ్లి నియోజకవర్గంలో శ్రీనగర్ కాలనీలో బుధవారం ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దస్నోజి అరవింద్ చారి ప్రచారంలో భాగంగా టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ సిహెచ్ విశారదన్ 101 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బరిలో నిలిపారని, ప్రధానంగా తొమ్మిది మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి చరిత్ర సృష్టించారన్నారు. రాజ్యాధికారం కోసం ధర్మ సమాజ్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దస్నోజి అరవింద్ చారి వారికి వివరిస్తూ అలాగే అంతకుముందు ప్రచారంలో భాగంగా టిఫిన్ సెంటర్లో పని చేస్తూ వారి స్థితిగతులను తెలుసుకొని చలించి పోయారని పేర్కొన్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, కార్మిక, కర్షక కుటుంబాలకు నిత్యావసర సరుకులను తక్కువ ధరకు ఇంటికి అందిస్తాం, నిరుపేదలకు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందిస్తామన్నారు. రేషన్ దుకాణంలో పేదలకు ఆరోగ్యమైన సరుకులు ఐదు కేజీల పెసరపప్పు, కందిపప్పు, ప్రభుత్వ డైరీ ప్రతి ఇంటికి ఒక కేజీ నెయ్యి పంపిణీ , మహిళలకు సెల్ ఫోన్లు, టీవీలు, ఫ్రిజ్ లు, వాషింగ్ మిషన్లు వాటిని తయారు చేసే మార్కెట్లో అమ్మే విధంగా మహిళలకు చైనా, జపాన్ లో శిక్షణ ఇప్పిస్తాం, ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు హామీ, భూమిలేని నిరుపేదలకు సాగునీటి సౌకర్యం ఉన్న ఒక ఎకరం భూమి పంపిణీ, ఇండ్లు లేని పేదలకు నాలుగు గదుల ఇల్లు నిర్మిస్తామన్నారు. అభ్యర్థి దస్నోజి అరవింద్ చారి అన్నారు.

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

## గద్వాల,నారాయణపేట

గురువారం | నవంబర్ 23,2023 | www.navatelangana.com


## ఓటును అమ్ముకోవద్దు : కళాజాత బృందం



**నారాయణపేటటౌన్ :** ఓటు హక్కు వినియోగంపై జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (డీపీఆర్ఓ) ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృత సారథి కళాకారులు నారాయణపేట మండలంలోని జాజాపురం, అప్పక్‌పల్లి గ్రామాల్లో బుధవారం పాటల ద్వారా అవగాహన కల్పించారు. 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, దాంతో మన జీవితాలను మార్చుకోవచ్చని అన్నారు. ఓటును డబ్బు, మద్యానికి అమ్ముకోవద్దని అన్నారు. మన బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాస్కృతిక సారథి కళాకారులు బీ రవిశంకర్ , కిరణ్ , ఎర్ర నరసింహ, ఎర్ర బాలయ్య , రాధా , జ్యోతి , లక్ష్మి , అరుణ , సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**ఊట్కూర్ :** మండల కేంద్రమైన ఊట్కూర్‌లో బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని బుధవారం సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి , ఉపాధ్యక్షులు జగదీష్‌గౌడ్ , నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌గౌడ్, వార్డ్‌మెంబర్ నరసింహరాజ్‌గౌడ్, కోరం శివ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ :** మండలంలోని రాకొండలో బుధవారం బీఆర్ఎస్



ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,నారాయణపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో రాకొండ ఉప సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, వైస్స్ నరహరి, గాదం మల్లేష్, సత్య రెడ్డి, ఆంజనేయులు, చిన్న వెంకటప్ప, రాజేంద్ర, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## నడిగడ్డలో సుపరిపాలన అందిస్తాం

- గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్

**ధరూరు :** కేటీదొడ్డి మండలంలోని బస్వాపురం, గట్టు మండలం రాయపురం గ్రామాల్లో బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రజల కష్టాలు తీరాలంటే గద్వాల కోట పై బహుజన జెండా ఎగురవేయాలని అన్నారు.ఆత్మగౌరవం, విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమం కోసం కలిసికట్టుగా పోరాడుదామన్నారు. అవకాశం ఇస్తే.. నడిగడ్డలో సుపరిపాలన అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు, కేటీదొడ్డి, గట్టు మండల నాయకులు ఆయా మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి .. అభివృద్ధి చేస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత

**గట్టు :** ఆశీర్వదించండి .. అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో బాగంగా గట్టు మండలం బల్గెర, ఇందువాసి, చమన్‌ఖన్ దొడ్డి గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇదే క్రమంలో గట్టు జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతునాయుడు ఇంటికి వెళ్లి ఓటు వేయమని కోరగా...తొలి సారి ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థికి జెడ్పీటీసీ బొట్టుపెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. హస్తం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, సీపీఎం నాయకులు ఆంజనేయులు, లాయర్ మధుబాబు , బలిగేర ఎంపీటీసీ రూపవతి , కిష్టప్ప, కాంగ్రెస్ నాయకులు బజారి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక..**

కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో మన్నాపురం గ్రామం నుంచి బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు సోలిక నరసింహులు, కంట్రోల్ భీమన్నలతో పాటు 50 మంది కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కేటిదొడ్డి మండలంలోని కుచినెర్ల, ఇర్కిచేడ్, యర్సన్ దొడ్డి గ్రామాల నుంచి యువత కాంగ్రెస్ పార్టీ



గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేటీదొడ్డి మండలంలోని బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు , రామ్ ఆధ్వర్యంలో కురువ సంఘం నుంచి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ధరూర్ మండలంలోని ఉప్పేరులో బండ్ల రాజశేఖర్ రెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సమీర్ ఆధ్వర్యంలో ఆరుగురు వార్డ్ మెంబర్లు, విద్యా కమిటీ చైర్మన్‌తో పాటు ఆయా గ్రామాల నుంచి దాదాపు 250 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. గద్వాల పట్ట ణంలోని 13 వార్డు నుంచి బోయ రఘు, సలీం ఆధ్వర్యంలో 50 మంది పార్టీలో చేరారు.

**ఇంటింటి ప్రచారం ..**

**మరికల్ :** మండలంలోని ఇబ్రహీంపట్నం, ఎలిగేండ్ల, అప్పంపల్లి, పెద్ద చింతకుంట, మరికల్ పలు గ్రామాలలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలను వివరి ంచారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఆంజనే యులు,చిన్న



రాములు, జనార్ధన్ ,ఇబ్రహీంపట్నం గ్రామ ంలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. అప్పంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బి వీరన్న, సీనియర్ మహిళా నాయకురాలు వినతమ్మ, సూర్య మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అంజలి రెడ్డి, నారాయణపేట ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య , యువకమండలి ఆంజనేయులు శ్రీకాంత్ రెడ్డి, వార్డుమెంబర్ రామకృష్ణారెడ్డి , కే నాగరాజు, జి శారద మల్లేష్, కె మహేష్, మరికల్ పట్టణ అధ్యక్షులు కె హరీష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుప చెన్నయ్య , టైసన్ రఘు, బొంత మొగులయ్య, మల్లేష్, రవికుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు జంగిడి రవి, భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు, భూ సంరక్షణ కమిటీ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# బీఎస్పీకి మద్దతు ప్రకటించండి

- గద్వాల్ బీఎస్పీ ఎమ్మెల్య అభ్యర్థి అతికూరు రెహమాన్

**ధరూరు :** ప్రతి ఒక్కరూ బీఎస్పీకి మద్దతు ప్రకటించాలని గద్వాల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అతికూరు రెహమాన్ కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బుధవారం దరూర్ మండలంలోని మార్ల బీడు, ర్యాలంపాడు, మన్నపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గద్వాల్ నియోజకవర్గంలో దాదాపు నలబై సంవత్సరాలు అగ్ర కులు ఆధిపత్య నాయకులు పాలిస్తున్నారన్నారు. బహుజన సమాజ్ పార్టీకి మద్దతూ తెలిపి ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజనలు అసెంబ్లీలో అడుగుపెట్ట నున్నారని తెలిపారు.

**బీఎస్పీలో చేరిక..**

కేటీదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామనికి చెందిన గ్రామ యువకులు, కొండా పూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువ కులు బీఎస్పీలో బుధవారం చేరారు. వీరికీ బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు బండారిరాజు, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అతికుర్‌రెహమాన్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాణికుమార్, నియోజకవర్గం సెక్రటరీ సవరన్న, గద్వాల్ మండలం అధ్యక్షులు వెంకట్, గట్టు మండ లం అధ్యక్షులు తిమ్మప్ప పాల్గొన్నారు.

**అయిజ :** మండలంలోని తూంకుంట, బింగిదొడ్డి, దేవబండ గ్రామాల్లో మండల ఇన్చార్జి వీ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నాయ కులు గడపగడపకు తిరుగుతూ ఏనుగు గుర్తుని పరిచయం చేస్తూ ఆర్ఎస్ ప్రసన్నకుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, పోచయ్యబీఎస్పీ మండల నాయకులు హనుమన్న, మాలిక్ భాష,రవి, ధను, శశివర్మ, బుడ్డన్న ఆనందరాజు,ధనరాజు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు

**అలంపూర్ :** తెలంగాణలో నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకటించారు. బుధవారం మండలంలోని లింగనవాయిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడికి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బల్గేర్ హుస్సేన్ మాదిగ, తాలూకా అధ్యక్షులు రెడ్డిపోగు ప్రేమ్‌దాస్ మాదిగ, మల్లేపోగు లక్ష్మణ్, నారయణ రెడ్డి, విక్రమ్ సేనరెడ్డి, కాంతారెడ్డి, నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లి :** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అల్లంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడును గెలిపించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇటికలపాడు, పంచిపాడు , తక్కశిలా,ఉండవల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేసే వ్యక్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

## హెలీపాడ్ స్థలం పరిశీలన

**ఊట్కూర్ :** మక్తల్ పట్టణానికి వస్తున్న ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో కు వస్తుండగా ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలో హెలీప్యాడ్ స్థలాన్ని బీఆర్ఎస్ మక్తల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆయన సతీమణి తోపాటు నాయకులు స్థలాన్ని పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో నాయకులు నరసింహ గౌడ్ , రాజుల ఆశి రెడ్డి తిప్రస్ పల్లి సురేష్ తోపాటు నాయకులు పరిశీలించారు.



నవతెలంగాణ



## ఐదు లక్షల కోట్ల అప్పుల ఊబిలో తెలంగాణ

- నిరుద్యోగ జేపీసీ ర్యాలిలో తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-అచ్చంపేట

మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి కేసీఆర్ తీసుకొచ్చాడని, ఉద్యోగాల నోటిఫికేషన్లు రద్దు చేస్తూ నిరుద్యోగుల ప్రాణాలతో వాడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని నిరుద్యోగులకు ప్రజలకు తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు.సాయంత్రం అచ్చంపేటలో అంబేద్కర్ చౌరస్తాలో రోడ్ షో నిర్వహించి మాట్లా డారు. పాలమూరు కు ప్రాజెక్టులు తీసుకొస్తుంటే అడ్డుకుంటున్నారని చెప్పిన దొంగలు ఇప్పుడు ఆయన సంకన చేరారని అన్నారు. లక్ష కోట్ల కాళేశ్వరం నిర్మాణం పేరుతో వేల కోట్లు దోచుకున్నాడని విమర్శించారు. ప్రభుత్వ విలువైన ఆస్తులను, భూములను తాకట్టు పెట్టిన ఈనమైన చరిత్ర కెసిఆర్‌ది అని అన్నారు. నీళ్ల నిధులు నియామకాల పేరుతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవి ఏవి సాధన కాలేదన్నారు. 100 కోట్లకు అమ్ముడు పోయిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నెల రోజులపాటు ప్రగతిభవన్ లో వాషింగ్ మిషన్‌లో ఉతికిన బట్టలను ఆరబెట్టాడని విమర్శించారు. తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడుతున్న సందర్భంలో నిరుద్యోగులు ప్రజలు యువకులు కేరింతలతో ఉత్సాహంగా గంతు వేశారు.

## మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దోమ కొండ గ్రామంలో మండలానికి సంబం ధించిన మైనార్టీ సోదరులతో సమావేశం అ య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మైనార్టీలకు విద్య వారి ఆర్థిక పురోగతికి కోసం కెసిఆర్ పథకాలు తీసుకోవచ్చా మన్నారు. మైనార్టీ గురుకులాలు ఏర్పాటుచేసి నిరుపేదల కోసం ఉచితంగా విద్యను అందించడం జరిగిందన్నారు. అలాగే వారి సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించారన్నారు. రానున్న రోజుల్లో మరింత పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో ఉన్న ఈద్గాల వద్ద మరింత సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా వారికి భరోసాని ఇచ్చారు. గత ఎన్నికల్లో మద్దతు ఇచ్చారని ఈసారి కూడా తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ మండలం మైనార్టీలు కోషన్ అబ్దుల్ రజాక్ వహిద్ అయిబ్ ఖాన్ ఇబ్రహీం హైమ్మద్ సిరాజ్ ఫెరోజ్ తదితరులు ఉన్నారు.

## ధరణి పేరుతో దండుకుంటున్నారు : కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



ధరణి పేరుతో దండుకున్నారని నేటికీ పేద ప్రజలు పూరి గుడిసెలలోనే నివాసం ఉంటున్నారని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ రెడ్డి మండల పార్టీ నాయకులతో కలిసి మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి వెంకాయపల్లి తిమ్మాజిపేట గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుదేశించి వారు మాట్లాడారు. గ్రామాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. దళిత బంధు పథకం కేవలం తమ కార్యకర్తలకే ఇచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నేటికీ పేద ప్రజలు గుడిసెలలోనే ఉంటున్నారని వారికి కనీసం ఇల్లు కట్టిద్దాం అన్ ఆలోచన కూడా చేయలేదన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఆయన మంజూరు చేశారా అని ఆయన ప్రశ్నించారు. ధరణి పేరుతో దండుకుంటున్నారని ఆయన తీవ్రత స్థాయిలో ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మల్లయ్య గౌడ్ ఎంపీటీసీ తిరుపతయ్య సర్పంచ్ నరసింహ రెడ్డి నాయకులు వివేక్ రెడ్డి భాస్కర్ రెడ్డి కన్ని రాములు తిరుపతిరెడ్డి జంగి రెడ్డి కృష్ణయ్య శంకర్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో సి విజిల్ యాప్ లో 133 ఫిర్యాదులు

- ఉమ్మడి జిల్లాలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కువ ఫిర్యాదులు

నవతెలంగాణ- అచ్చంపేట




అసెంబ్లీ శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనలు నాపై ఫిర్యా చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం సి విజిల్ యాప్ తీసుకొచ్చింది. ఎన్నికలు సజావుగా సాగేందుకు ఎన్నికల కమిషన్ పట్టిష్ఠ చర్యలు తీసుకుంటుంది. ప్రతి పౌరుడు సామాన్య ప్రజల సైతం సివిజిల్ యాప్ లో ఫొటోస్ వీడియోస్ రికార్డ్ చేసి అప్లోడ్ చేయవచ్చని సూచించారు. దీంతో నాగర్ కర్నూల్ జిల్లాలో సి విజిల్ యాప్ పై అధికారుల అవగాహన కల్పించారు ప్రజలు పౌరుల నుంచి మంచి స్పందన వచ్చింది జిల్లాలో నాగర్ కర్నూల్ కొల్లాపూర్ కల్వకుర్తి అచ్చంపేట నాలుగు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనలు పై 133 ఫిర్యాదులు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో 48 ఫిర్యాదులు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపి రామ్ నవ తెలంగాణతో తెలిపారు. పోస్టర్ల తొలగింపు, బ్యానర్ల తొలగింపు, సమయం గడిచిన తర్వాత ప్రచారం చేస్తున్న సందర్భంగా, రేషన్ డీలర్లు ప్రచారం చేస్తుండగా ఇలా అనేక రకాలుగా ఫోటోలు వీడియోలు తీసి సివిజన్ యాప్ లో ఫిర్యాదు చేశారు. ఉప్పునుంతల మండలంలో ఇద్దరు డీలర్లు అధికార పార్టీకి ప్రచారం చేస్తుండగా పౌరులు ఫోటోలు వీడియోలు తీసి సి విజిల్ యాప్ లో అప్లోడ్ చేశారు. స్పందించిన అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను గుర్తించి కలెక్టర్ ఆదేశాల మేరకు రేషన్ డీలర్లు ఇద్దరిని సస్పెండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూలు జల్లాలో అత్యధికంగా సివిజన్ యాప్ లో ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# బీఆర్ఎస్ గెలవడం ఖాయం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుర్తి జైపాల్ యాదవ్





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆత్మగౌరవానికి అహంకారానికి మధ్యల జరుగుతున్న యుద్ధంలో బీఆర్ఎస్ గెలవడం ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దిమా వ్యక్తం చేశారు. బుధవారం ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా జిల్లేల మార్చాలా తదితర గ్రామాలలో ఆయన ప్రచార కార్యక మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ఆశీర్వాద సభ ద్వారా ఇప్పటివరకు సాధించిన విజయాలను ఒకసారి మననం చేసుకోవాలని సూచించారు. ఒక విజన్ కలిగిన సీఎం మనకు ఉన్నాడు. ప్రణాళికలు లేని జాతీయ నాయకులు ఎంత మంది ఉన్నా తెలంగాణ బతుకులు బాగుపడవు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రం లోనూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవని గుర్తు చేశారు. 100 ఏళ్లలో చేయని పనులు కేవలం 15లో పూర్తి చేశా మన్నారు.

తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చిన తర్వాత ఉన్న పరిస్థితులను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. 500 గ్రామాల్లో ఐదు లక్షల జనాభా కలిగి ఉందని 5 వేల కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. బీరు, బిర్యానీ పెడితే ఓటు నమ్ముకుంటే విలువైన జీవితాలు దుర్భరంగా మారుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల 450 పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అందుకే దేశ ప్రజలు కేసీఆర్ నాయ కత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన అన్నా రు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఐక్యరాజ్య సమితి వారే ఉత్తమ అవార్డు ఇచ్చారని అన్నారు. సర్పంచ్ మొదలుకొని ఎమ్మెల్యే దాకా అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వచ్చిం దన్నారు.కార్యక్రమంలో జిల్లాల సర్పంచ్ జంగయ్య ఉపసర్పంచ్ పట్టణ ప్రజలు ఉన్నారు.

## మాజీ మంత్రి రాజకీయ సన్యాసం తప్పదు: కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం

నవతెలంగాణ వీపనగండ్ల



కొల్లాపూర్ శాసనసభ ఎన్నికల్లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు రాజకీయ సన్యాసి ఇవ్వాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల పరిధిలోని గోపాల్దిన్నె, గోవర్ధనగిరి సంపత్రాపల్లి , కల్వరాల, సంగి నేనిపల్లి గ్రామాల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభలలోఆయన మాట్లాడుతూ గత పాలకులు 19 సంవత్సరాలుగా పాలన చేసిన కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసారన్నారు. దేవాదాయశాఖ భూములను బ్యాంకులో కుదపెట్టి డబ్బులు దండుకోవడం జరిగిందని ఆయనపై మండిపడ్డారు గతంలో దేవాదాయ శాఖ మంత్రి ఇస్తే బాగోలేదు అని రాజీనామా చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి కూడా ఎమ్మెల్యే సీటు కోసం ఎదురుచూసి రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగిందని అన్నారు. వయసు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదని అసత్య ఆరోపణలు చేయడం తగదు అన్నారు 19 సంవత్సరాల అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఖర్చుపెట్టి మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని ప్రజలందరూ పసిగట్టి రెండోసారి ఓడించి రాజకీయ సన్యాసం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాలూకా అభివృద్ధి చెందాలంటే మరొకసారి మల్లాపూర్ ఎమ్మెల్యేగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ నియోజక వర్గ నాయకులు అభిలాష్ రావు, రారా సింగ్, ఎంపీపీ కమలేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా గోపాల్ దిన్నె సర్పంచ్ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ కురుమయ్య, మండల నాయకులు కిరణ్ గౌడ్, వేణుమాధవ్ రెడ్డి, మౌలాలి, సాయిరాం, రామకృష్ణ, జగన్ రెడ్డి, ఎత్తం బాలస్వామి సురేష్ రెడ్డి, మహేష్ రెడ్డి, శేఖర్ లక్ష్మయ్య బుచ్చన్న నాగశేషి తదితరులు ఉన్నారు.

# దావత్ ఇచ్చే రేవంత్ కావాలా... పప్పు అన్నం పెట్టి కెసిఆర్ కావాలా ?

## కోస్గిలోని ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి







నవతెలంగాణ- కోస్గి

ఎన్నికల అప్పుడు వచ్చి 30 రోజులు దావతు ఇచ్చే రేవంత్ రెడ్డి కావాలా...360 రోజులు అన్నం పెట్టే కెసిఆర్ కావాలో మీరే నిర్ణయించుకోవాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోస్గిలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి 9 గ్రామాలు కూడా తిరగని రేవంత్ ఇప్పుడు డబ్బు సంచులతో గ్రామాల్లో తిరుగుతున్నాడు. 2018 ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ మళ్లీ ఎందుకు పోటీ చేస్తున్నారని మండిపడ్డాడు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు వద్దని కేవలం మూడు గంటలే సరిపోతుందన్నారు. 24 గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలో..మూడు గంటలు కరెంటు ఇచ్చే రేవంత్‌రెడ్డి కావాలో ఆలోచించాలన్నారు.119 ఎమ్మెల్యేల సీట్లు అమ్ముకొని రేటెంత రెడ్డిగా మారాడని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని అన్నారు. పక్కన ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు అమలు కావడం లేదని కర్ణాటక రైతులు కొడంగల్ లో ర్యాలీలు చేపట్టారని అన్నారు. కోస్గిలో 8 కోట్ల తో సయ్యద్ పహాడ్ దర్గా నుండి ఏ బి కే ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు వెడల్పు పనులు, మద్దూరులో ఏడు కోట్ల తో రోడ్డు వెడల్పు పనులు, దౌల్తాబాదులో ఆరు కోట్లు, బొమ్రాస్ పేటలో ఏడు కోట్లతో సెంటర్ లైటింగ్ లను, 30 కోట్ల రూపాయలతో రెసిడెన్షియల్ స్కూల్స్, మద్దూరులో డిగ్రీ కళాశాల , దౌల్తాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొడంగల్లలో 50 పలకల ఆసుపత్రులు, మద్దూర్ లో 30 పడకల ఆసుపత్రి ప్రారంభించుకున్నాం. కొడంగల్ లో డయాలసిస్ కేంద్రం, 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో కమ్యూనిటీ హాల్స్, ఆరు చెక్కు డ్యాములను పూర్తి చేసుకున్నాం అని తెలిపారు. మద్దూరును మున్సిపాలిటీ, కొడంగల్ లో రెవెన్యూ డివిజన్, టెక్స్టైల్, ఐటీ పార్కు ఏర్పాటు చేయాలని, బొమ్మరాజ్ పేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నర్సింగ్ కాలేజీ ను పాడు చేయాలని, కానుకుర్తి నుండి కోయిలకొండ వరకు, కోస్గి నుండి పల్లెర్ల వరకు, బొమ్మరాస్ పేట నుండి వికారాబాద్ వరకు డబుల్ రోడ్లను మంజూరు చేయాలని, కొత్తపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బాబా పసియుద్దీన్, కిషన్ రావు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ సలీం, ఈ జి ఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కౌన్సిలర్లు బాలేష్ ,మాస్టర్ శ్రీనివాస్, జనార్ధన్, బందప్ప తదితరులు ఉన్నారు

## సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

- కారు గుర్తుకు ఓటు వేసి...కావాల్సినంత అభివృద్ధి చేసుకుందాం...
- ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

కారు గుర్తుకు ఓటు వేసి కావాల్సినంత అభివృద్ధి చేసుకుందామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.మండలంలోని చేగుంట గోరిట భాజీపూర్ అప్పాజీపల్లి బావాజీపల్లి కొడుపర్తి వెంకయ్యపల్లి గ్రామాల్లాలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాలలో పార్టీ శ్రేణులు మహిళలు ప్రజలు ఎమ్మెల్యే కు బతుకమ్మల తో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదనీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వి వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని అన్నారు. బాధ్యతాయుతమైన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. మన సమస్యలు మనమైతేనే పరిష్కరించుకోగలుగుతాం మన కారు గుర్తుకు ఓటేసి మన సారును గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కెసిఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగం శశిధర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి రైతుబంధు అధ్యక్షుడు వెంకటస్వామి మార్కెట్ డైరెక్టర్లు హుసేని కొత్త వెంకటేష్ ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కిల్లే మల్లయ్య సర్పంచులు లక్ష్మి బొందయ్య జల్లి తిరుపతమ్మ శ్రీదేవి ఉమాదేవి నాయకులు నాగేందర్ గౌడ్ రామచంద్రారెడ్డి జల్లి రమేష్ రవీందర్ రెడ్డి తార్ సింగ్ గాలిరాజు దానం జగనరాజు ప్రశాంత్ మాసయ్య రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సకల జనుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం: ఎంపీ

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



సకలజనుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని నాగర్ కర్నూలు ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లా డుతూ సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధి రెండు సమన్వయంతో అభివృద్ధి జరుగు తుందన్నారు. విద్య, ఆరోగ్య రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వం సహకరించ కపోయినా ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యారంగాన్ని ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో రైతులకు రైతుబంధు, రైతు బీమా కల్పించారని, కెఎల్ఐ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు, అందిస్తూ వలసలు పోయే రాష్ట్రాన్ని వలసలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుతూ భారత దేశానికి అన్నం పెట్టే రైతుగా ఎదిగించారని ఆయన అన్నారు. వైద్య రంగానికి వస్తే కేంద్ర సహాయం లేకుండా 32 జిల్లాలలో వైద్య కళాశాల ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యా ట్రిక్ కొట్టి ముఖ్యమంత్రి అవుతారని ధీమావ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలిపించాలని అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలుసమన్వయంతో పనిచేసి కొల్లాపూర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, మండలరైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, జెడ్పిటిసి సింగార వెంకటయ్య, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, ఉప సర్పంచ్ మషన్న, టిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ రాజా రావు, రాము, బాలయ్య ,వసంతం ,బాచారం రమేష్,తగిలి వెంకటస్వామి పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం.. ధైర్యంగా ఓట్లు అడుగుతున్నాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- బాలానగర్

అభివృద్ధి చేశాము. ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి బుధవారం బాలానగర్ మండల పరిధి లోని గౌతాపూర్, బోడజనంపేట, అప్పాజీపల్లి, వన మోని గూడ,పెద్ద రేవెల్లి,పలు గిరిజన తండాలల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చామన్నారు. రైతులకు గృహనీలకు 24 గంటల విద్యుత్తు సర్పరాజు చేస్తు న్నాము.ప్రతి గ్రామము నుండి తండా వరకు వీటి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు నూతన గ్రామపంచాయతీ భవనాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆయన అన్నారు. మిషన్ కాకతీయ వలన చెరువులలో కుంటలలో నీటిమట్టం పెరిగి బోరుబావులలో నీరు పెరిగిందని ప్రస్తుతం నీటి సమస్య ఎక్కడ లేదని ఆయన అన్నారు. వృద్ధులకు మహిళలకు విక లాంగులకు 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వం 2016 రూపాయలు ఇచ్చి పేద ప్రజలను ఆదుకుంటుందన్నారు ప్రచారంలో భాగంగా ఆయన వెంట జిసిసి చైర్మన్ వాలినాయక్,డిసిసి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, దోమలపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి ,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పి శ్రీనివాసరావు, లింగనాయక్, అప్పాచిపల్లి సర్పంచి బాలునాయక్, సర్పంచులు, ఎంపీ టీసీలు,అభి మానులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న తనను ఒక్కసారి ఆశీర్వదించండి.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని ఇప్పపాడు, జకినాలపల్లి, రాగూర్ తండా, బొమ్మరాశీ పల్లి, జగబోయినపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరంగ సాగింది. ముందుగా ఊరుకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు ఘన స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఇప్పపాడు, జకినాలపల్లి, రాగూర్ తండా, బొమ్మరాశీ పల్లి, జగబోయినపల్లి తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని.. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని అన్నారు. భూకబ్జాలు, అవినీతి అక్రమాలు, కాంగ్రెస్ పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, దేవాలయ భూములు, కబ్జా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే ఇకముందు అదే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే 100 రోజుల్లో పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, సర్పంచులు తలసాని అనిల్ రెడ్డి, వీరెడ్డి పర్వత్ రెడ్డి, ద్యాప నిఖిల్ రెడ్డి, రజిత కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిద్దాం:ఎంపీపీ



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిద్దాం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణం తీసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గెలిపించి సోనియమ్మ రుణం తీసుకుందామని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని వెన్న చర్ల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ హయాములోనే ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం జరిగిందని, అలాగే భూ పంపిణీ, కుల జాతీయ కరణ చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, రవికుమార్,మాజీ సర్పంచ్ ఈదన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ కర్ణ యాదవ్, వార్డ్ మెంబెర్స్,చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ బాలస్వామి, వడ్డే సుల్తాన్,ఎండీ. నిరంజన్, సుదర్శన్, రాంప్రసాద్, కుంటీపిల్లరాముడు,కూర,రవి,స్వామి,వడ్డేమల్లేష్, ముచ్చపోతు శంకర్,రామకృష్ణ, జనార్దన్,కార్తిక్, అశోక్, నవీన్, కిషన్,చెన్నయ్య, బైని పెద్దబాబు, మహేష్, డి. రాముడు,నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్థిక సాయం అందజేత**

మండల పరిధిలోని ఆదిరాల గ్రామానికి చెందిన బండారి రాములు గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గ్రామానికి వెళ్లి మృతుడు రాములు పార్థిక దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఖర్చుల నిమిత్తం కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్ గోరంట్ల మల్లేష్,వార్డు నెంబర్లు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

## ఆశ్రమ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని చెంచుగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా గిరిజన డిప్యూటీ డిటిఓ పి శంకర్ తనిఖీ చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి అప్ గ్రేడేషన్ సందర్భంగా విద్యార్థులకు సరిపడా వసతుల కల్పన గురించి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతిలో 48 మంది విద్యార్థినిలు ఉన్నారు బోధన సిబ్బంది కూడా సరిపోయిన విధంగా ఉన్నారని ఒక్క హిందీ సబ్జెక్టుకు సంబంధించి ఉపాధ్యా యులు లేకపోవడంతో త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. గిరిజన చెంచు ఆశ్రమ పాఠశాలలలో పదవ తరగతి విద్య విధానాన్ని సక్రమంగా అమలయేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో వారి సమస్యలను మరియు చదువు పట్ల ఆసక్తిని పరిశీలించి మంచి ఫలితాలు సాధించేందుకు పట్టదలతో చదవాలని విద్యార్థినిలకు సూచించడం జరిగిందని తెలిపారు. తనిఖీ సమయంలో పాఠశాల హెచ్ఎం లింగమయ్య ఉన్నారు.

## కలిసికట్టుగా పనిచేయాలి సాధించాలి

**- మాజీ మంత్రివర్యులు నాగం జనార్ధన్ రెడ్డి**

నవ తెలంగాణ - తాడూర్



కలిసికట్టుగా పనిచేయాలి మెజార్టీని సాధించాలని మాజీ మంత్రివర్యులు నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. తాడూరు మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసే అధిక మెజార్టీ సాధించి జనార్ధన్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు మళ్లీ అందరూ తన వెంట ఉండి పూర్వ వైభవం తీసుకు రావాలన్నారు. తన మంత్రిగా ఉన్న సమయంలో ఆయన వెంట ఉన్న నాయకులని ఆప్యాయంగా పలకరించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార రమేష్, సీనియర్ నాయకులు గడ్డం మైసన్న ,పర్వతాలు ,కృష్ణయ్య, బాలాగౌడ్, లక్ష్మయ్య తీగల శ్రీను తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ తాడూర్

తాడూరులో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఏర్పుల కృష్ణయ్య, బంగారోళ్ల చంద్రయ్యపార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వాని ంచిన పార్టీ అధ్యక్షులు యార రమేష్ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ నివాసులు గొర్ల బాలకృష్ణ గడ్డం మశన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధి లోని మరికల్, వేన్న చెల్ల గ్రామాలకు చెందిన పలు పార్టీలకు చెందిన వారు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యం లో బుధవారం మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు సమక్షంలో 45 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ వారి కండవాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జొన్నల బోడ మాజీ ఎంపిటిసి బద్యానాయక్, పరుగులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

**వెల్దండ :** వెల్దండ మండల పరిధిలోని రాఘయిపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . పార్టీలో చేరిన వినోద్ , మల్లేష్ , మహేష్ , రాజు ,బోడ శివ, జంపుల సాయి , శివ ,మల్లేష్ , మహేష్ , అభివర్ధన్ రెడ్డి , శ్యాంసుందర్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కాపీ పార్టీలోకి ప్రసాద్ రెడ్డి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకై సైనికుల వలె పని చేయాలని పిలుపునిచ్చారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల పర్యవేక్షించుకోవాలి

**• జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్**

నవతెలంగాణ కందనూలు



జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నుండే హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని,జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహి ంచారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో జరిగే హోం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్ కు సంబంధించిన పూర్తి ప్రక్రియను, ఓటింగ్ అంశాలను రాజ కీయ పార్టీలకు ముందస్తుగానే తెలియజేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు కూడా పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటింగ్ ప్రక్రియను పోలీస్ భద్రతతో, పూర్తిగా వీడియో కవరేజ్ చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వారికి తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతినిధులు జిల్లా ఎన్నికల యంత్రా ంగానికి సహాయ సహకారాలు అందించాలని సూచి ంచారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతా రామారావు, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ, వివిధ రాజకీయ పార్టీల నుండి వెంకటయ్య, శివశంకర్, బాలకృష్ణ ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ను గెలిపించండి

**అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు**

నవతెలంగాణ -బల్మూరు



టిఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరుతూ అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుపెట్టుకోవాలని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. మండలంలో సాగునీరు అందించేందుకు చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని మరోసారి గెలిపిస్తే మండలం మొత్తంలో పూర్తిస్థాయిలో సాగునీరు అందించి మండలాన్ని అభివృద్ధి పరుస్తానని చెప్పారు. మండలంలోని కొనరెడ్డిపల్లి కొత్తపల్లి గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని టిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ఆదిరాల గ్రామంలో బండారు రాముడు అనే వ్యక్తి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సతీమణి విజయమ్మ గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. మరణం తరం జరిగే కార్యక్రమాలకు 10.000 పది వేల రూపా యల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో కారు జోరు

నవతెలంగాణ- తాడూర్

ప్రచారంలో కారు జోరు మరోసారి మర్రన్న గెలుపు కరా గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడూరు మండల వ్యాప్తంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డి మద్దతుగా ఇంటింటి ప్రచారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మర్రి జనార్ధన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యార రమేష్ సర్పంచ్ అనుపటి శ్రీనివాసులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మాషన్న మంచల పర్వతాలు యార ప్రసాద్ గొర్ల బాలకృష్ణ జటమోని శంకర్ జులూరి శివ యార మల్లేష్ శివ కొండ్ల తిరుపతి వార్డ్ మెంబెర్స్ చెనమోని శంకర్ జటముని శ్రీను మాదారం భరత్ గ్రామ కార్యకర్తలు కెకెఆర్ టీం,యువతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే

## లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, సర్పంచ్ పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని చిన్న కార్వాముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ6గ్యారంటీల కార్డులను ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గుర్తు అయిన చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, రాకాసి రవి రెడ్డి, గ్రామవార్డు మెంబర్లు సలీం, జంగం మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఎస్పీ పార్టీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ ఇటిక్యాల

మండల పరిధిలోని: వల్లూరు, వేముల, బట్లదిన్నెపుట్టాన్ దొడ్డి, కోదండపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రసన్నకుమార్ నిర్వహించారు. అలంపూర్ నియోజకవర్గంలో గ్రామాలల్లో ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ లేవని, టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం సిరిసిల్ల,సిద్ధిపేట,అర్మూరు ఇలాంటి నియోజక వర్గాలు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారు. కానీ ఎనుకబడిన అలంపూర్ నియోజకవర్గానికి ఎందుకు డబల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇవ్వలేదని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అలంపూరం లో నిన్ను లేని ప్రతి ఒక్కరికి ఇల్లును నిర్మించామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రసన్న కుమార్ గారితో పాటు గద్వాల జిల్లా అధ్యక్షులు కేశవ రావు ,నియోజకవర్గం అధ్యక్షులు తిరుపాల్,నియోజకవర్గం కోశాధికారి నాగేశ్వర్ రెడ్డి, నియోజకవర్గం సీనియర్ నాయకుడు మహేష్, మద్దిలేటి,రవి,మహేందర్, ఎర్రవల్లి మండలం నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా పెద్ద ముద్దు నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసి వాక్సిన్ రికార్డులను, ఐ.ఎల్.అర్ లను తనిఖీ చేసిన జిల్లా ఇమ్యునైజేషన్ అదికారి డా.రవి నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్ర మంలో భాగంగా ప్రతి బుధవారం వాక్సి నేషన్ కార్య కమాన్ని వంద శాతం అమలుకు కృషి చేయాలన్నారు. డ్యూ డేట్ ప్రకారం లబ్ధిదా రులకి ముందే సమాచారం అందించి వంద శాతం వాక్సినేషన్ చేయాలని వారి వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో ఆ వివ రాలను నమోదు చేయాలని సూచించారు.. కార్యక్రమంలో వైద్య అధికారి డా. నారాయణ స్వామి, ఎమ్.పి. ఎచ్.ఓ. విద్యాసాగర్, వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, కేశవులు, సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
వనపర్తి
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

## మిర్యాలగూడ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

**వీపనగండ్ల :** మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగన్నను గెలిపించాలని వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి రంగన్నను గెలిపించాలని కోరుతూ బుధవారం వనపర్తి సీపీఐ(ఎం) పార్టీ బృందం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో, సీతాపురం కాలనీలో అభ్యర్థి కోడలు తోపాటు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ పేదల పక్షాన ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్నో పోరాటాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చట్టసభల్లో కూడా ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) పార్టీ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగన్న సుత్తి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఎంపీల మద్దతు వల్ల పార్లమెంటులో ఉపాధి హామీ పథకం, గిరిజనుల హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, ఎన్నో చట్టాలు పేద ప్రజల కోసం తీసుకురావడం జరిగిందన్నారు. సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉంటే పేద ప్రజల కోసం ఉపయోగపడే చట్టాలను తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండల సీపీఐ(ఎం) నాయకులు రాము, సీపీఐ(ఎం) నాయకులు సాయి లీల, ఆదిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి..



**ఆత్మకూరు :** మండలంలోని మూలమల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకటి శ్రీహరి ప్రచారాల్లో భాగంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో దాదాపు 65 నుంచి 70 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వస్తాయని 70 పైగానే వస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీ పై ఈడి ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వాళ్ళు దాడి చేస్తున్నారని,కొన్ని కోట్ల రూపాయల ఆస్తులను జప్తి చేస్తున్నారని ఆయన అన్నారు.ఇలా చేయడం దురదృష్టకరమన్నారు.మేడిగడ్డపై అవినీతిని ఎందుకు వెలికి తీయారాణి ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటేనని ఆయన పేర్కొన్నారు.సిబి ఐ ,సిఐడి రెండు ఒకటేనని, అలాగే టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనా అని అన్నారు.కేసీఆర్ మీద కేసులు ఎందుకు వేయటం లేదని ఆయన అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధి.కారం చేపట్టబోతుందని ఆయన పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి వాకిటిసారి రాష్ట్ర నాయకులు కేశం నాగ రాజు గౌడ్ జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ మండల నాయ కులు పరమేశ్వరి శ్రీనివాసులు గ్రామ నాయకులు మండల గ్రామ పరిధిలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**వీపనగండ్ల :** మండల కేంద్రంతో పాటు గోపాల్ దిన్నె, కల్వ రాల తూము కుంట, పుల్ గ్రర్చర్ల, బొల్లారం పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్ష వర్ధన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా తూముకుంట సింగిల్ విండో సొసైటీ చైర్మన్ రామన్ గౌడ్ ఎంపీటీసీ రాము మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. బడుగు బలైన వర్గాల అభివృద్ధి జరగా లంటే కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి సర్దార్,ఎద్దుల సురేందర్ రెడ్డి,బాబు రెడ్డి,మౌలాలి, వేణుమాధవ్ రెడ్డి, రాంబాబు నాయుడు ,కురుమయ్య,దామోదర్ రెడ్డి,రవీందర్రెడ్డి పాల్గొన్నారు.



# మార్పు రావాలి.. కాంగ్రెస్ గెలవాలి

- కాంగ్రెస్ అభ్యర్థి టీ.మేఘారెడ్డి



**నవతెలంగాణ- పెబ్బేరు**

మార్పు రావాలి కాంగ్రెస్ గెలవాలి అనే నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించామని వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి టీ మెగా రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని తోమలపల్లి, వైశాఖపూర్, రామాపురం, రామన్నపేట, పాతపల్లి, తిప్పాయపల్లి, అయ్యవారిపల్లి, కంచిరావుపల్లి గ్రామాలలో మెగా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారానికి ఆయా గ్రామా ల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తుందని ప్రజల నుండి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ప్రజలు అధికారాన్ని ఇచ్చి రుణం తీసుకోవాల నే సంకల్పంతో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు పర్యాయాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక పోయిందని ప్రధానంగా నిరుద్యోగులను పట్టించు కోకపోవడంతో ప్రజలు ఈసారి టిఆర్ఎస్కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు.అధికారం లోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తా మని ఆయన హామీ ఇచ్చారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వారిని కొనలేరు ..

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



**ఆత్మకూరు :** మండల పరిధిలో బుధవారం వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారం కొనసాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఒక అభ్యర్థి కాంగ్రెస్ వారిని కొంటానని అంటున్నట్లు తెలిసిందని, అయితే కాంగ్రెస్ వారిని కొనలేరని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల ను ప్రజలకు వివరించి చెప్పారు. ప్రతి మహిళకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది,అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా మహిళలకు బస్సు సౌ కర్యం,2 లక్షల రుణమాఫీ, పింఛన్ల పెంపు తదితర పథకాల ప్రవేశపె డుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ ,జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ , అయిబ్ ఖాన్,మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు,వివిధ గ్రామాల అధ్యక్షులు ,మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

**ఆత్మకూరు :** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమరచింత మున్సిపాలిటీ పట్టణంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ. ఇదివరకు అమలవుతున్న పథకాలను చెప్పారు ,అదేవిధంగా రాబోయే రోజులలో ప్రతి ఇంటికి కుటుంబానికి కేసీఆర్ భీమా పథకం తీసుకొస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అనేక పథకాలను అమలు చేస్తామని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ,పట్టణ అధ్యక్షులు జానకి రాములు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అమరచింత పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వివిధ వార్డులలో బి.ఆర్ ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ,కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు,టిఆర్ఎస్ మండల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిబద్ధతతో పనిచేయాలి

• ఎన్నికల పరిశీలకులు వసంత కుమార్

**జోగులాంబ గద్వాల :** మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు పీ.వసంత కుమార్ అన్నారు. బుధవారం ఐ.డీ.ఓ.సీ సమావేశ పు హాల్‌లో ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరులు పోలింగ్ రోజు చేపట్టే విధివిధానాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు పాల్గొని మాట్లాడారు. గద్వాల, అలంపూర్ నియోజక వర్గాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల విధులు కీలకం అన్నారు. తప్పక చెక్ లిస్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని,బూత్‌లో ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఈ నెల 29 న డిస్ట్రిబ్యూసన్ కేంద్రంలో హాజరు కావాలని , పోలింగ్ రోజు ఉదయం 5.30 కి మాక్ పోలింగ్ నిర్వహణ, మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. పీ.ఓ ఒక్కరికి సెల్ ఫోన్ అనుమతి ఉన్నదని తెలిపారు. పీ.ఓ డైరీ లో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేసే విదానాన్ని పరిశీలించాలన్నారు. ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరయ్యారనేది తప్పక చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ.వీ.ఎం లు సరిగా అనుసంధానం చేసి మాక్ పోలింగ్ తర్వాత క్లియర్ బటన్ నొక్కరా లేదా పరిశీలించాలని సూచించారు. ఈ.వీ.ఎం లు ప్రొపర్‌గా సీల్ చేయడాన్ని పరిశీలించాలని, 17ఏ అలాగే 17సీ ఏజెంట్లకు ఇచ్చారా పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు పరిశీలించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లలకు రెండో శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఉంటుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు రిపోర్ట్ లు సబ్మిట్ చేయాలని తెలిపారు. విధులు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు విది విధానాలు, ఈ.వీ.ఎం అనుసంధానం, పనిచేయు విధానంపై కలెక్టర్ వల్లూరు క్రాంతి వివరించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు, డీ.ఎల్.పీ.ఓ వెంకటరెడ్డి , నాగేంద్రం , లక్ష్మణ్ , సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎస్ఆర్ రెడ్డి



**నారాయణపేటటౌన్ :** బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని ఎస్ఆర్‌రెడ్డి, ఆయన సతీమణి స్వాతి రెడ్డి, కుమార్తె నందిక రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకి రాజేందర్ రెడ్డికి మద్దతుగా సతీమణి స్వాతి రెడ్డి, కుమార్తె నందిక రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఎన్నికల నమూనా బ్యాలెట్ చూయించి నాలుగో నెంబరు మీదున్న కారు గుర్తుకు ఓటేసీ ఎస్ఆర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు. కోరారు. నియోజకవర్గంలో, నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏ నాడు జరగని అభివృద్ధి ఎస్ఆర్ రెడ్డి హయాంలో జరిగిందని అన్నారు. ఈసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. కాంగ్రెస్కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. నందికా రెడ్డి మాట్లాడుతూ నాన్నకి ఈసారి అవకాశం ఇవ్వండి ఎంతో అభివృద్ధి చేస్తారని అన్నారు. ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని కృష్ణాపూర్ గ్రామ ంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ముచ్చటగా మూడోసారి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.400లకే గ్యాస్ సిలిండర్, రూ.5 లక్షల జీవిత బీమా, ఆసరా పెన్షన్ రూ.3016 నుంచి 5016 వరకు పెంపు, సౌభాగ్య లక్ష్మి అర్హులైన మహిళకు రూ. 3000లు, ప్రతి సంవత్సరం ప్రణాళికంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్నికలకు సిద్ధం : కలెక్టర్లు




**జోగులాంబ గద్వాల/ నారాయణపేటటౌన్:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను జిల్లాలలో సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, కోయ శ్రీహర్షలు అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి,కలెక్టర్ కోయ శ్రీహర్షలు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కలెక్టర్‌లకుపలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలోని 4 లక్షల 94వేల 5 వందల నలభై మూడు ఓటర్లలో ఇప్పటి వరకు 3 లక్షల 54 వేల 9 వందల మూడు ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన 1 లక్ష 39 వేల 6 వందల నలభై ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. జిల్లాలో 71 వేల 419 ఓటరు గుర్తింపు కార్డులు ముద్ర ణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 65 వేల 719 ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని అన్నారు.ఇంకా 5700 ఓటరు గుర్తింపు కార్డులు రావలసి ఉందని, ప్రింటింగ్ వారితో సమన్వయం చేసుకున్నామని అన్నారు.వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవస రమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని 2 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో గద్వాల్ కు 2 బ్యాలెట్ యూనిట్లను ఆలంపూర్‌కు ఒక బ్యాలట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండో బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 25 నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకుఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నామన్నారు. గద్వాల్ జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నాం అని, మిగిలిన ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలోని 2 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండవ బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశా మని, ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేస్తా మని అన్నారు. జిల్లాలో ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, ఇంటి వద్ద నుంచి ఓట్ల సేకరణ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని రెండురోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేస్తా మన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో గద్వాల అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు , ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్ , ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

• ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**ధరూరు :** మండలంలోని బూరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలిపించాలని
ఎమ్మెల్యే సతీమణి, సర్పం చ్
బండ్ల జ్యోతి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తు ై ఓటు వేసి ,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కేటీఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్ రెడ్డి, బీఆర్ఎస్‌మండల అధ్య క్షుడు డీ.ఆర్ విజయ్, వివిధ గ్రామాల సర్పం చులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**బూత్ కమిటీ సమావేశం**

గట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గట్టు మండల నాయకులు, కార్యకర్తలతో బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం గొర్లఖాన్దొడ్డి గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి కారు గుర్తును బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను వివరించి, కారు గుర్తుకు ఓటేయాలని కోరాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఉంటారనే విషయాలను ఓటర్లకు వివరించాలని సూచించారు. గ్రామాలలో వార్డుల వారీగా కమిటీలు వేసుకుని ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని చెప్పారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎన్నికల ఇంచార్జ్ రాకేష్, ఎంపీపీ విజయ్ జెడ్పీటీసీ , శ్యామల హనుమంతు నాయుడు వెంకటేష్, మండలం సర్పంచులు సం ఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిక**

కేటీదొడ్డి మండలంలోని ఇర్కిచేడు,మైలగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 20 మందికి పైగా నాయకులు ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్న జనం

• ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిట్టెం ఫర్నికా రెడ్డి

**నారాయణపేటటౌన్ :** నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచార కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిట్టెం ఫర్నికా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని పలు గ్రామాలలో డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని రోడ్ షోలో ప్రజలు పెద్ద మొత్తంలో హాజరు కావడంతో పర్ణికారెడ్డి గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. పలువరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ నెల 30న కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగురవేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీకి కట్టుబడి ఉండి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని శివ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

